**నమ్మలేని నిజాలు**

విధివిలాసం
భూకైలాస చింతన
కర్తృత్వ క్రియ.

సుగంధ ద్రవ్యం
తిమింగిల వమనం
వేటకు కోట్లు.

సంద్రంలో సాగు
సీ వీ డి నాచుమొక్క
ఆరోగ్యమస్తు.

చెవి పోగులు
కుట్టిన ఖాళిగిల్లా
భక్తతుకారామ్

మరణ కూపం
లవణ విషతుల్యం
లోసంద్రంలో



– రేడియమ్
సెల్: 9291527757


# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com


**శ్రీనిజాలు**

భూమిమీద ప్రాణాలను
తీసుకునే బదులు !
శాంతించే సముద్రాన
ఉగ్రరూప నదులు !

ఉత్పాతంచేయలేదు
నదులారా నమస్కారం !
మేమంతా ఇస్తామోచ్
'ధీర వీర' పురస్కారం !



– కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245


హైదరాబాద్ | గురువారం 18-8-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :29 | సంచిక: 14 | పేజీలు:6 | వెల: రూ.1/-


## మేడ్చల్ కలెక్టరేట్‌ను ప్రారంభించిన సీఎం కేసీఆర్



మేడ్చల్, ఆగష్టు 17(నేటినిజం ప్రతినిధి): మేడ్చల్– మల్కాజిగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్‌ను సీఎం కేసీఆర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లో సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు చేశారు. అఅనంతరం కార్యాలయంలో సీట్లో కలెక్టర్ ఎస్ హరీశ్‌ను కూర్చుండబెట్టి.. పుష్పగుచ్ఛం అందించి. శుభాకాంక్షలు తెలిపారు. 30 ఎకరాల విస్తీర్ణంలో రూ. 56.20 కోట్ల నిధులతో శామీర్ పేట మండలం అంతాయిపల్లిలోని సమీకృత కలెక్టరేట్ భవనాన్ని ప్రభుత్వం నిర్మించింది.కార్యక్రమంలో మంత్రులు వేము ల ప్రశాంత్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, కలెక్టర్ ఎస్ హరీశ్ పాల్గొన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ వద్దకు వచ్చిన సీఎం కేసీఆర్‌కు జిల్లా నేతలు, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా త్రివర్ణ బెలూన్లను ఎగుర వేశారు. ఆ తర్వాత సీఎం స్థానిక ఐడీవోసీ పెరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు.

## పరిపాలన వికేంద్రీకరణతో ప్రజలకు వేగంగా సంక్షేమ కార్యక్రమాలు : సీఎం కేసీఆర్

మేడ్చల్, ఆగష్టు 17(నేటినిజం ప్రతినిధి): పరిపాలన వికేంద్రీకరణతో ప్రజలకు వేగంగా సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. బుధవారం ఆయన మేడ్చల్ మల్కాజ్‌గిరి కలెక్టరేట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చాలా సంతోషం. ఈ రోజు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఏర్పాటు చేసుకొని.. ఈ జిల్లా పరిపాలన భవనాన్ని గొప్పగా నిర్మించుకొని ప్రారంభింప చేసుకున్నందుకు జిల్లా ప్రజలందరికీ అభినందనలు, శుభాకాంక్షలు.

ఈ ప్రాంతానికి చెందిన ఎవరూ మేడ్చల్ జిల్లా అవుతుందని ఏనాడూ కల కూడా కలనే. ఇది తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం వల్ల కలిగిన శుభపరిణామం. పరిపాలన ప్రజలకు ఎంత దగ్గరకు వస్తే అంత చక్కగా పనులు జరిగే అవకాశం ఉంటుంది. రంగారెడ్డి జిల్లాలో అంతర్భాగంగా ఉన్న సమయంలో జిల్లా చేసే సందర్భంగా పెద్దగా చెర్చ జరిగింది. మూడు జిల్లాలు అవుతాయని చెప్పారు. వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ కావొచ్చు.. అలా చేస్తే భవిష్యత్‌లో బాగుంటుందని పెద్దలు చెప్పడం, ప్రజాప్రతినిధులు, మంత్రులు కోరడం.. జనాభాను పరిశీలించినప్పుడు చాలా పెద్ద జిల్లాగా ఉండడం, పరిపాలన సౌలభ్యం గొప్పగా ఉండాలంటే, ప్రజలకు అన్నీ మంచి పనులు నెరవేరాలంటే తప్పకుండా మేడ్చల్ జిల్లా కావాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

అందులో భాగంగానే 33 జిల్లాలు వచ్చినయ్. రైతులు వేదికలు ఏర్పాటు చేయాలంటే మన రాష్ట్రంలో మన వ్యవసాయ భూమిని ప్రతి 5వేల ఎకరాలకు క్లస్టర్‌గా ఏర్పాటు చేసి, ఒక్కో వ్యవసాయాధికారిని నియమించాం. 2601 క్లస్టర్లు అయ్యాయి. వాటన్నింటికి కూడా వేరుకే రైతులు కానీ.. కూర్చుకునేందుకు వేదిక లేదని చెప్పి.. ఆరేడు నెలల్లో నిర్మించాం. పరిపాలన వికేంద్రీకరణ జరిగిందింది కాబట్టి.. అంత సులభంగా భవనాలు కట్టుకోగలిగాం. రాష్ట్రంలో ఇప్పటికే 11వేల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకాబోతున్నాయి. రాష్ట్రంలో తీసుకున్న కార్యక్రమాల ప్రజలకు చకాచకా ప్రజలకు వేగంగా అందుతున్నయ్. ఇవాళ మనం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలు.. దివ్యాంగులు, మహిళలు, వృద్ధులు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లు అద్భుతంగా ఈ రోజు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా దళారీల ప్రమేయం లేకుండా కార్యాలయాల చుట్టూ తిరిగే అవకాశం లేకుండా ఠంచన్‌గా వారందరికీ అందుతున్నయ్.రాష్ట్రంలో 36లక్షల పెన్షన్లు ఉన్నయ్. మరో 10లక్షల పెన్షన్లు ఆగస్టు 15 నుంచి పంచుతున్నం. కరోనాతో కొంత ఆలస్యమైంది. 57 సంవత్సరాల వారికి ఇస్తామని చెప్పాం. కరోనాతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తికమక అయిన పరిస్థితుల్లో కొంత ఆలస్యమైంది. ఇచ్చినమాటను నిలబెట్టుకుంటే 46లక్షలకు పెన్షన్లు చేరుకుంటున్నయ్. ఈ 46లక్షల పెన్షన్‌దారులకు అద్భుతమైన కొత్త కార్డులు ఎలక్ట్రానిక్ బార్‌కోడ్లతో పంపిణీ చేస్తున్నారు. రాబోయే వారం పదిరోజుల్లో ఎమ్మెల్యేలు పంపిణీ చేస్తారని, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని' సీఎం కేసీఆర్ కోరారు.

## మిషన్ భగీరథ కార్యాలయంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన మంత్రి ఎర్రబెల్లి



హైదరాబాద్, ఆగష్టు 17: మిషన్ భగీరథ అధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. వీటిలో భాగంగా హసన్‌పర్తిలోని మిషన్ భగీరథ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రారంభించారు. ఈ శిబిరాలలో రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం మిషన్ భగీరథ కార్యాలయంలో ల్యాబ్‌ను పరిశీలించారు

అంతకుముందు మిషన్ భగీరథ కార్యాలయ ఆవరణలోని మోక్ష గుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్భంగా మిషన్ భగీరథ శాఖ ఉద్యోగులంతా కలిసి రాష్ట్రవ్యాప్తంగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ఆహ్వానించదగ్గ విషయమని కొనియాడారు. "రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటింటికి మంచినీటి నల్లాల ద్వారా ఆరోగ్యకరమైన నీటిని సరఫరా చేస్తున్న ఉద్యోగులు, రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడాలని నిర్ణయించుకోవడం ఆదర్శనీయం.

ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాల వైపు రావడం శుభ సూచకం. ఇలాంటి కార్యక్రమాలు మిగతా శాఖలకు కూడా ఆదర్శవంతం కావాలని కోరుకుంటున్నాను. ఆయా శాఖలు మిషన్ భగీరథ శాఖ సిబ్బందిని అనుసరించాలని ఆకాంక్షిస్తున్నాను. మిషన్ భగీరథ సిబ్బందిని అభినందిస్తున్నాను.

భారత స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని ప్రజలకు అందజేయాలని, తెలంగాణ రాష్ట్ర సాధన స్ఫూర్తిని కూడా ప్రజలకు చాటాలని కోరుతున్నాను. ప్రజలకు, ఉద్యోగులకు అన్ని రంగాల వారికి సేవా తత్పరత అలవర్చుకోవాలని సూచిన్తున్నాను'' అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్ రెడ్డి, సిఇ, ఎస్‌ఇలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునుగోడులో 15శాతం మంది దివ్యాంగులే : మంత్రి జగదీశ్‌రెడ్డి



నల్గొండ, ఆగష్టు 17: దేశంలో ఎక్కడా లేనివిధంగా మునుగోడులోనే 15శాతం మంది దివ్యాంగులున్నారని విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాపమంతా గత పాలకులదేనని ఆరోపించారు. ఈ ప్రాంత బిడ్డలు ఫ్లోరైడ్ రక్కసితో అవిటివారిగా మారినా గత పాలకులు పట్టించుకోలేదని మండిపడ్డారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆయన బుధవారం నూతన పెన్షన్ లబ్ధిదారులకు కార్డులు అందేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు.

దేశంలో ఎక్కడా లేనివిధంగా 40లక్షల మందికి సీఎం కేసీఆర్ పెన్షన్ అందిస్తున్నారన్నారు. ఉద్యమ సమయంలో నియోజకవర్గంలోని నియోజకవర్గంలోని ఫ్లోరైడ్ బాధితులను చూసి సీఎం చలించిపోయారన్నారు.

పాలకులు పట్టించుకోకపోతే మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ పెరిగి జనాలు లేని నియోజకవర్గంగా మారుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ, ఐక్యరాజ్య సమితి హెచ్చరించిందని, స్వరాష్ట్రం ఏర్పాటు కావాలని కేసీఆర్ భావించారని తెలిపారు. మిషన్ భగీరథ పథకాన్ని నియోజకవర్గంలోని చౌటుప్పల్ నుంచే ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఆరేళ్లలోపే ఫ్లోరైడ్ సమస్యను లేకుండా చేశారన్నారు.

పార్లమెంట్ సాక్షిగా మునుగోడులో కొత్త ఫ్లోరైడ్ బాధితులు లేరని పేర్కొనడం సీఎం సాధించిన విజయమేనన్నారు. రాష్ట్రంలో 40 లక్షల మందికి, నియోజకవర్గంలో 40వేల మందికి ఆసరా పెన్షన్లు అందుతున్నాయని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ రాజు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## 21న రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణకు హరితహారం : మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



హైదరాబాద్, ఆగష్టు 17: స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఈ నెల 21 న రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా తెలంగాణకు హరితహారం నిర్వహించనున్నట్లు రాష్ట్ర అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి అరణ్య భవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హరితహారం కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అన్నివర్గాల ప్రజలు హరితహారంలో పాల్గొని మొక్కలునాటి.. విజయవంతం చేయాలని కోరారు.

## రక్తదాన శిబిరం బృహోత్కారకార్యం

### సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్
### రక్తదానం చేసిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా
### రక్తదానం ప్రాణదానంతో సమానం... తస్లీమా



ములుగు , ఆగష్టు 17: (నేటినిజం ప్రతినిధి): రక్తదానం మరొకరికి ప్రాణదానంతో సమానమని ములుగు,భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు,75వ స్వతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని ములుగు ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొన్న సబ్ రిజిస్ట్రార్ తస్లీమా రక్తదానం చేశారు, స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో రక్తదాన శిబిరం లాంటి బృహోత్కారకార్యక్రమం చేయడం వలన ఎన్నో వేల ప్రాణాలకు అయూవుగా నిలుస్తుందని తస్లీమా అన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం- జిల్లా కలెక్టర్

కామారెడ్డి, ఆగష్టు 17: (నేటినిజం ప్రతినిధి): రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. స్వతంత్ర భారత మధ్యలో ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని కళాభారతిలో ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో నాలుగు రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 324 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. రక్తదాన శిబిరానికి జిల్లాలో అపూర్వ స్పందన లభించిందని చెప్పారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని కోరారు. ఎల్లారెడ్డి, బాన్సువాడ, బిచ్కుంద రక్తదాన శిబిరాలను ఆయన పరిశీలించారు. రక్తదానం చేసిన యువకులను, ఉద్యోగులను, మహిళలను అభినందించారు. బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ రక్తదానం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హిందూప్రియ, ఆర్డీవోలు రాజా గౌడ్, శీను, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఎం. రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి రఘు కుమార్, దస్తిరం, ప్రతినిధులు జమీల్ అహ్మద్, నరసింహ, బాలు, రమేష్ రెడ్డి, డాక్టర్ విక్రమ్, సంజీవరెడ్డి పాల్గొన్నారు.



### చరిత్రలో నేటినిజం



కం॥ ఇంపైన మాటల మూటలు
సొంపగు పాటలుగ వ్రాసి శోభామయుడై
"సంపూర్ణ సింగ్ గుల్జార్"
చెంపల కెంపగుచు నిలచె సినిమా సతికిన్ !!

(ఆగష్టు 18 సినిమా రచయిత గుల్జార్ పుట్టినరోజు...)



–రాధశ్రీ
సెల్:9494481210

## వైభవోపేతంగా వజ్రోత్సవ ముగింపు వేడుకలు : కే కేశవరావు

హైదరాబాద్, ఆగష్టు 17: భారత స్వతంత్ర వజ్రోత్సవాల ముగింపు వేడుకలు ఈ నెల 22న ఎల్‌బీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు వేడుకల కమిటీ చైర్మన్, ఎంపీ కే కేశవరావు తెలిపారు. బీఆర్‌కే భవన్‌లో కమిటీ చైర్మన్ కేకే అధ్యక్షతన సమావేశం జరగ్గా.. మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, శ్రీనివాస గౌడ్, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ ప్రభాకర్ రావు, ఎమ్మెల్యే రసమయి బాల కిషన్, భాషా సాంస్కృతిక విభాగం సలహాదారు రమణాచారి, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్‌తో పాటు పలువురు సీనియర్ అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ.. ఈ నెల 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వజ్రోత్సవ వేడుకల కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులను అభినందించారు. వేడుకల్లో భాగంగా ఈ నెల 21న పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 22న ఎల్‌బీ స్టేడియంలో జరిగే ముగింపు ఉత్సవాలకు సీఎం కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మహదేవన్, శివమణి డ్రమ్స్, దీపికా రెడ్డి బృందంచే నృత్యం, తెలంగాణా జానపద కార్యక్రమాలు, లేజర్ షో ఉంటాయని వివరించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా పెద్ద ఎత్తున క్రాకర్ ప్రదర్శన ఉంటుందని చెప్పారు. కార్యక్రమాలన్నీ దేశ స్వతంత్ర పోరాటం, దేశభక్తి ప్రధానంగా ఉంటాయని వివరించారు.

ముగింపు వేడుకలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి దాదాపు 20 వేలకుపైగా హాజరవుతారని కేశవరావు తెలిపారు. ఈ సమావేశంలో ఐటీశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, జీఏడీ కార్యదర్శి శేషాద్రి, నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, అడిషనల్ డీజీపీ జితేందర్, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ఉన్నత విద్యాశాఖ కమిషనర్ నవీన్ మిట్టల్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సత్యనారాయణ, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, సమాచార శాఖ డైరెక్టర్ రాజమౌళి, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాల్లో అద్భుత కార్యక్రమం రక్తదానం : మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్, ఆగష్టు 17: భారత స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా సీఎం కేసీఆర్ పిలుపు మేరకు వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఒక్కో యూనిట్‌లో 75 యూనిట్లు, మొత్తంగా 10వేల యూనిట్ల రక్త సేకరణ జరుగుతుందన్నారు. దాతల నుంచి సేకరించిన రక్తాన్ని కంపోనెంట్‌గా వేరు చేసి అవసరమైన వారికి అందిస్తామని, దీంతో ఒకరి రక్తం ముగ్గురి ప్రాణాలు కాపాడుతుందన్నారు. టీచింగ్ ఆసుపత్రుల నుంచి అన్ని ఆరోగ్యకేంద్రాల్లో వైద్యసిబ్బంది రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాప్రతినిధులు, అన్నివర్గాల ప్రజలు రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేస్తున్నారన్నారు. ఇవాళ రక్తదాన కార్యక్రమాలు నిర్వహించడం గొప్పగా ఉందని, మనమంతా ఒక్కటేనని, భారతీయులమన్నారు. కులం, మతం, జాతి బేధాలు లేవని మనమంతా చాటుతున్నామన్నారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలతో నేడు మనం స్వేచ్ఛా ఊపిరి పీల్చుకుంటున్నామని, వారి త్యాగాలను అందరు గుర్తుంచుకొని, దేశభక్తిని చాటాలన్నారు. అన్నదానం చేస్తే ఓ పూట ఆకలి తీర్చుకోవచ్చునని, విద్యాదానం చేస్తే జ్ఞానం పంచుకోవచ్చని.. అదే రక్తదానం చేస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం అవసరమని, అలాంటి సందర్భాల్లో ముందుకువచ్చి రక్తదానం చేసి ప్రాణాదాతలు కావొచ్చన్నారు. మానవతా హృదయంతో ఎంతో మంది తమ పనులన్నీ పక్కన పెట్టి ముందుకువస్తున్నారని, వారిది గొప్ప మనసు అన్నారు. రక్తదానం ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని, ఎన్నో కుటుంబాలను నిలబెడుతుందన్నారు. రక్తదానం సేవ మాత్రమే కాదని.. ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలన్నారు. రక్తదానంపై ప్రజల్లో ఎన్నో అపోహలున్నాయని, ఆరోగ్యవంతులు ఎవరైనా రక్తదానం చేసి.. ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారందరికీ ప్రశంసాపత్రాలు అందజేసి, ప్రత్యేకంగా అభినందించారు.





అరిసేంత
నిజం కాదు–
మౌనంగా ఉన్న
నిజం
అబద్ధం కాదు!



–డా॥విప్లవ్‌దత్ శుక్లా
సెల్:9849185878

### వివేక వాణి



